రెండు రోజులు సంతాప దినాలు

ఏలూరు, పశ్చిమ కలెక్టర్ల ప్రకటన

ప్రజాశక్తి - భీమవరం

ఉభయగోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎంఎల్‌సి షేక్ సాబ్జీ అకాల మరణం నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్ 15, 16 తేదీల్లో రెండు రోజులపాటు సంతాప దినాలుగా ప్రకటించిందని పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి, ఏలూరు జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ బి.లావణ్యవేణి తెలిపారు. ఈ మేరకు శుక్రవారం రాత్రి వారు వేర్వేరుగా ప్రకటనలు విడుదల చేశారు. జిల్లాలోని అన్ని కార్యాలయాలలో విధిగా సంతాప దినాలను పాటించాలని పేర్కొన్నారు. కార్యాలయాల్లో ఏ విధమైన వేడుకలను నిర్వహించరాదని తెలిపారు.

మూగబోయిన ప్రజా గొంతుక

ప్రజా ఉద్యమాల ఊపిరి.. ఉపాధ్యాయ ఉద్యమాల ముద్దుబిడ్డ, పిడిఎఫ్ ఎంఎల్‌సి షేక్ సాబ్జీ (56) శుక్రవారం మధ్యాహ్నం రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, కర్షక సమస్యలపై నిరంతరం పాటుపడే సాబ్జీ ఇక లేరనే విషయం తెలియగానే జిల్లావాసులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు.

- రోడ్డు ప్రమాదంలో ఎంఎల్‌సి షేక్ సాబ్జీ మృతి
- ఉండి మండలం చెరకువాడలో ఘటన
- కన్నీరుమున్నీరైన కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయ, ఉద్యోగ నేతలు
- భీమవరం ప్రభుత్వాసుపత్రిలో పోస్టుమార్టం
- నివాళులర్పించిన రాజకీయ ప్రముఖులు, జిల్లా అధికారులు
- ఉద్యమాలకు తీరని లోటు
- శాసనమండలి ఛైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు
- ప్రజా ఉద్యమాల గొంతుక మూగబోయింది : ఎంఎల్‌సి ఐవి

ప్రజాశక్తి - భీమవరం

సాబ్జీ శుక్రవారం ఉదయం 9:30 గంటల ప్రాంతంలో ఏలూరు నుంచి వి.శ్రీనివాసరావుకు చెందిన కారులో పిఎ ఆలీ, గన్‌మెన్ ఎస్.ముత్యాలరావుతో కలిసి భీమవరం బయల్దేరారు. మార్గమధ్యంలో ఏలూరు జిల్లా కైకలూరు, పశ్చిమగోదావరి జిల్లా ఆకివీడులో అంగన్వాడీల సమ్మె శిబిరాలను సందర్శించి సంఘీభావం తెలిపారు. అక్కడ నుంచి భీమవరంలో కలెక్టరేట్ వద్ద ఆందోళన చేస్తున్న ఆశాలకు సంఘీభావం తెలిపేందుకు భీమవరం బయల్దేరారు. ఉండి మండలం చెరుకువాడ వచ్చేసరికి ఎదురుగా భీమవరం నుంచి ఆకివీడు వైపు వెళ్తున్న కారు ఎంఎల్‌సి సాబ్జీ కారను బలంగా ఢీకొంది. ఈ ప్రమాదంలో సాబ్జీ నుదుటి భాగంలో బలమైన గాయం కావడంతోపాటు ఛాతిపైనా బలంగా తగలడంతో అక్కడికక్కడే మృతి చెందారు. పిఎ ఆలీకి తీవ్ర గాయాలవ్వగా, కారు నడుపుతున్న శ్రీనివాసరావుకు, గన్‌మెన్‌కు గాయాలయ్యాయి. వీరిని భీమవరంలోని ప్రయివేట్ ఆసుపత్రికి తరలించారు. సాబ్జీ భౌతికకాయాన్ని భీమవరం ప్రభుత్వాసుపత్రికి తరలించి సాయంత్రం వరకూ సందర్శన నిమిత్తం అక్కడే ఉంచారు. ఎంఎల్‌సి ఇళ్ల వెంకటేశ్వరరావు (ఐవి), యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి బి.గోపీమూర్తి యుటిఎఫ్ పతాకాన్ని ఎంఎల్‌సి సాబ్జీ భౌతికకాయంపై ఉంచి ఘనంగా నివాళులర్పించారు. జిల్లా ఎస్‌పి యు.రవిప్రకాష్ అక్కడకు చేరుకుని పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయులు, కార్మికులు పెద్దసంఖ్యలో ప్రభుత్వాసుపత్రికి తరలొచ్చారు. శాసనమండలి ఛైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు, జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, జిల్లా ఎస్‌పి యు.రవిప్రకాష్, జాయింట్ కలెక్టర్ రామ్‌సుందర్‌రెడ్డి, భీమవరం ఆర్‌డిఒ శ్రీనివాసులురాజు, డిఇఒ ఆర్.వెంకటరమణ, డిఎంహెచ్ఒ మహేశ్వరరావు సాబ్జీ భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సిపిఎం పశ్చిమగోదావరి, ఏలూరు జిల్లా కార్యదర్శులు బి.బలరాం, ఎ.రవి, యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి బి.గోపీమూర్తి, సిఐటియు పశ్చిమగోదావరి, ఏలూరు జిల్లాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జెఎన్‌వి.గోపాలన్, కె.రాజారామ్మోహన్‌రాయ్, ఆర్.లింగరాజు, డిఎన్‌విడి.ప్రసాద్, యుటిఎఫ్ పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పిఎస్.విజయరామరాజు, ఎకెవి.రామభద్రం, సిపిఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు తదితరులు నివాళులర్పించారు.

కన్నీరుమున్నీరైన కుటుంబ సభ్యులు

ఎంఎల్‌సి షేక్ సాబ్జీ మృతితో ఆయన కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. భౌతికకాయం వద్ద సాబ్జీ భార్య షేక్ షబానీ బేగం, కుమారుడు ఆజాద్, సోదరి జెరినా, బావ సుభాని కన్నీరుమున్నీరుగా విలపించారు.

తలకు బలమైన గాయం: జిల్లా ఎస్‌పి రవి ప్రకాష్

ఎంఎల్‌సి సాబ్జీ మృతి బాధాకరమని జిల్లా ఎస్‌పి యు.రవిప్రకాష్ అన్నారు. సాబ్జీ భౌతికకాయాన్ని సందర్శించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. శుక్రవారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో ఎంఎల్‌సి కారు ప్రమాదానికి గురైందన్నారు. ఎదురుగా వస్తున్న మరొక కారు సాబ్జీ కారును బలంగా ఢీకొందని తెలిపారు. ప్రమాదంలో సాబ్జీ తలకు బలమైన గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందారని తెలిపారు.

ఉద్యమాలకు తీరని లోటు
శాసనమండలి ఛైర్మన్ మోషేన్‌రాజు

పేద ప్రజల, పలు సంఘాల గొంతుక ఎంఎల్‌సి సాబ్జీ అని, ఆయన మృతి అత్యంత బాధాకరమని శాసనమండలి ఛైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు అన్నారు. భీమవరం ప్రభుత్వాసుపత్రిలో భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మోషేన్‌రాజు మాట్లాడుతూ ప్రజా సమస్యలను శాసనమండలిలో లేవనెత్తి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడంలో సాబ్జీకి ఎవరూ సాటిరారన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం పోరాడుతున్న సాబ్జీ మృతి తీవ్ర బాధాకరమన్నారు. ఆయన లేని లోటు ఉద్యమాలకు తీరని లోటని తెలిపారు. వ్యక్తిగతంగా తనకు మంచి మిత్రులని, కొన్ని విషయాలు తాను కూడా అడిగి తెలుసుకునే వాడినని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం, శాసనమండలి తరపున, వ్యక్తిగతంగానూ సాబ్జీ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

సాబ్జీ మరణం దురదృష్టకరం

యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి గోపీమూర్తి

ఎంఎల్‌సి సాబ్జీ మృతి బాధాకరమని యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి బి.గోపీమూర్తి అన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, కర్షక గొంతుకగా ఉన్న సాబ్జీ మృతి జీర్ణించుకోలేకపోతున్నామన్నారు. రైతులు, కార్మికుల సమస్యలపై అలుపెరగని పోరాటం చేస్తున్న సాబ్జీ తమకు పెద్దదిక్కని, ఆయన మృతి తీరనిలోటని ఆవేదన వ్యక్తం చేశారు.

ఉద్యమాల గొంతుక మూగబోయింది
ఎంఎల్‌సి ఐవి

ఉద్యమాలే ఊపిరిగా పని చేస్తున్న ఎంఎల్‌సి సాబ్జీ మృతి అత్యంత బాధాకరమని ఎంఎల్‌సి ఇళ్ల వెంకటేశ్వరరావు (ఐవి) అన్నారు. సాబ్జీ భౌతికకాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం మాట్లాడారు. ఉమ్మడి రాష్ట్రంలో అనేక సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేశారన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలపై నిర్విరామంగా పని చేశారన్నారు. సాబ్జీ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

సాబ్జీ మృతి పట్ల పలువురు దిగ్భ్రాంతి

డిప్యూటీ సిఎం కొట్టు సంతాపం

రోదిస్తున్న కుటుంబ సభ్యులు

తాడేపల్లిగూడెం: ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎంఎల్‌సి షేక్ సాబ్జీ మృతి పట్ల రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, దేవాదాయ, ధర్మదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సాబ్జీ టీచరుగా జీవితాన్ని ప్రారంభించి ఉపాధ్యాయ ఉద్యమ నిర్మాణంలో అత్యంత క్రియాశీలక పాత్ర వహించారని మంత్రి కొనియాడారు. ఎంఎల్‌సిగా గెలిచి ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారానికి ఎనలేని కృషి చేశారని పేర్కొన్నారు. సాబ్జీ మరణంతో జిల్లా ఒక మంచి పోరాట యోధుడిని, ఉద్యమ నాయకుడిని కోల్పోయిందని విచారం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు కొట్టు సత్యనారాయణ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

నిమ్మల, అంగర సంతాపం

పాలకొల్లు: రోడ్డు ప్రమాదంలో ఎంఎల్‌సి సాబ్జీ మృతి తమను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని ఎంఎల్‌ఎ నిమ్మల రామానాయుడు, మాజీ ఎంఎల్‌సి అంగర రామ్మోహన్‌రావు అన్నారు. సాబ్జీ మృతి వ్యక్తిగతంగా తనకు, ఉపాధ్యాయ లోకానికి తీరని లోటని సంతాపం తెలిపారు. సాబ్జీ సుదీర్ఘ పరిచయం ఉందని, నిత్యం పోరాడయోధుడిగా ఉండేవారని అంగర కొనియాడారు.

సిపిఎం సంతాపం

ఏలూరు అర్బన్: పిడిఎఫ్ ఎంఎల్‌సి సాబ్జీ మృతి పట్ల సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మంతెన సీతారాం, పశ్చిమగోదావరి జిల్లా కార్యదర్శి బి.బలరాం, ఏలూరు జిల్లా కార్యదర్శి ఎ.రవి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ మేరకు వారు ఒక ప్రకటన విడుదల చేశారు. సాబ్జీ మృతి కుటుంబానికే కాకుండా ఉపాధ్యాయ ఉద్యమానికి, ప్రజాఉద్యమాలకు తీరని లోటని పేర్కొన్నారు. సాబ్జీ కృషిని, సహకారాన్ని మరవలేవని తెలిపారు. చివరి క్షణం వరకూ ప్రజా ఉద్యమాల్లో వుంటూ వచ్చారని పేర్కొన్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

నివాళులర్పిస్తున్న శాసనమండలి ఛైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు

సిపిఐ, ఎఐటియుసి సంతాపం

ఉపాధ్యాయ ఎంఎల్‌సి షేక్ సాబ్జీ మృతి పట్ల సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య, ఎఐటియుసి ఏలూరు జిల్లా అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్‌డాంగే, ఉపాధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు, కోశాధికారి పుప్పాల కన్నబాబు, ఏలూరు ఏరియా కార్యదర్శి అప్పలరాజు తీవ్ర సంతాపం తెలిపారు.

అవిశ్రాంత పోరాట యోధుడు ఎంఎల్‌సి సాబ్జీ

నేడు, రేపు జిల్లా మండల కేంద్రాల్లో సంతాప సభలు

యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వెంకటేశ్వర్లు, ప్రసాద్

ప్రజాశక్తి - భీమవరం

అవిశ్రాంత పోరాట యోధుడు ఎంఎల్‌సి షేక్ సాబ్జీ అని, ఆయన మృతి ఉపాధ్యాయ ఉద్యమంతోపాటు ప్రజా ఉద్యమాలకు తీరని లోటని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎన్.వెంకటేశ్వర్లు, ఎస్ఎస్.ప్రసాద్ అన్నారు. భీమవరం ప్రభుత్వాసుపత్రి ప్రాంగణంలో సాబ్జీ మృతి పట్ల ఏర్పాటు చేసిన సంతాప సభకు యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పిఎస్.విజయరామరాజు, కెవి.రామభద్రం అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు, ప్రసాద్ మాట్లాడుతూ అన్ని జిల్లా, మండల కేంద్రాల్లో శని, ఆదివారాల్లో సంతాప సభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అంగన్వాడీల ఉద్యమాన్ని ప్రభుత్వం విచ్ఛిన్నం చేస్తుంటే చైతన్యం తెచ్చేందుకు ప్రతిరోజూ అన్ని ప్రాంతాల్లో పిడిఎఫ్ ఎంఎల్‌సిలు పర్యటిస్తున్నారన్నారు. ఎంఎల్‌సి ఐ.వెంకటేశ్వర్లు, సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రాజారామ్మోహన్‌రాయ్ మాట్లాడారు. సభలో ఖజానా అధికారి వర్మ, రిటైర్డ్ డిఇఒ ప్రసాద్‌రాజు, నేతలు పూర్ణ, జ్యోతిబసు, లింగరాజు మాట్లాడారు. కార్యక్రమంలో బి.గోపీమూర్తి, పట్టాభిరామయ్య తదితరులు పాల్గొన్నారు.

సాబ్జీ ఆశయ సాధనకు కృషి చేయాలి
ఎంఎల్‌సి కెఎస్.లక్ష్మణరావు

భీమవరం: ప్రజా ఉద్యమాల్లో అలుపెరగని కృషి చేసిన ఎంఎల్‌సి షేక్ సాబ్జీ ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని కృష్ణా, గుంటూరు జిల్లాల ఎంఎల్‌సి కెఎస్.లక్ష్మణరావు పిలుపునిచ్చారు. సాబ్జీ భౌతికకాయాన్ని శుక్రవారం రాత్రి ఆయన సందర్శించి నివాళులర్పించారు. సాబ్జి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం భీమవరం ప్రభుత్వ ఆసుపత్రి నుంచి యుటిఎఫ్ జిల్లా కార్యాలయం మీదుగా ప్రకాశం చౌక్ వరకూ సాబ్జీ భౌతికకాయంతో భారీ ర్యాలీ నిర్వహించారు.

ఎంఎల్‌సిగా గెలుపు.. ఓ సంచలనమే..!

7,987 మొదటి ప్రాధాన్యత ఓట్లతోనే విజయం

కార్పొరేట్ ఉద్దండులను మట్టికరిపించి విజయకేతనం

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

ఉపాధ్యాయ ఎంఎల్‌సిగా షేక్ సాబ్జీ గెలుపు ఒక సంచలనమేనని చెప్పాలి. కార్పొరేట్ ఉద్దండులను సైతం మట్టికరిపించి ఎంఎల్‌సిగా విజయం సాధించారు. 2021 మార్చి 14న ఎంఎల్‌సి ఎన్నికల్లో ఉభయగోదావరి జిల్లా ఉపాధ్యాయ ఎంఎల్‌సిగా ఎవరిని బరిలోకి దింపాలా అనే చర్చ పెద్దఎత్తున సాగింది. 30 ఏళ్లుగా ఉపాధ్యాయ సమస్యలపై అలుపెరగని పోరాటం చేస్తున్న సాబ్జీవైపే అంతా మొగ్గుచూపారు. అయితే ఆయనకు ఉపాధ్యాయునిగా ఐదేళ్ల సర్వీసు ఉంది. అయినప్పటికీ పెద్దల నిర్ణయాన్ని గౌరవించి ఉద్యోగానికి స్వచ్ఛంద విరమణ చేసి ఎన్నికల బరిలో నిలిచారు. మొత్తం 11 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. ఉభయగోదావరి ఉపాధ్యాయ నియోజకవర్గ ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థులకు గతంలో చేదు అనుభవాలే మిగిలాయి. సాబ్జీకి ముందు రాము సూర్యారావు సైతం రెండో ప్రాధాన్యత ఓటుతో గెలిచారు. దీంతో సాబ్జీ గెలుపుపై పలువురు అనేక అనుమానాలు వ్యక్తం చేశారు. ఆయనను ఓడించేందుకు కార్పొరేట్ అభ్యర్థి అన్ని ప్రయత్నాలూ చేశారు. అయితే అందరి అంచనాలను పటాపంచలు చేస్తూ తొలిప్రాధాన్యత ఓటుగా 7,987 ఓట్లు సాధించడంతో 50 శాతం మార్కును సాబ్జి దాటేశారు. ప్రత్యర్థిపై 1534 ఓట్లతో తొలిప్రాధాన్యత ఓట్ల మెజార్టీతోనే ఎంఎల్‌సిగా గెలిచారు.

సాబ్జీ సంతాప సభలో నివాళులర్పిస్తున్న ఎంఎల్‌సిలు లక్ష్మణరావు, ఐవి, నేతలు

రోదిస్తున్న సాబ్జీ భార్య, పక్కనే ఎంఎల్‌సి లక్ష్మణరావు, యుటిఎఫ్ రాష్ట్ర నేత వెంకటేశ్వర్లు

నా తండ్రి మృతిపై అనుమానాలున్నాయి

సాబ్జీ కుమారుడు ఆజాద్

భీమవరం: తన తండ్రి మృతిపై అనుమానాలున్నాయని, ప్రమాదంపై సిబిసిఐడి విచారణ జరిపించాలని ఎంఎల్‌సి షేక్ షాబ్జి కుమారుడు ఆజాద్ కోరారు. తొలుత సాబ్జీ సోదరుడు ప్రమాదంపై అనుమానాలున్నాయని పోలీసులకు ఫిర్యాదు చేశారు. అనంతరం సాబ్జీ కుమారుడు మీడియాతో మాట్లాడుతూ తన తండ్రి ప్రయాణిస్తున్న కారును ఎదురుగా వస్తున్న కారు 140 కిలోమీటర్ల వేగంతో వచ్చి ఢీకొందని, దీనిపై అనుమానాలున్నాయని తెలిపారు.

పోస్టుమార్టం ఇలానే చేస్తారా

భీమవరం: సాబ్జీ మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహణలో సంబంధిత సిబ్బంది నిర్లక్ష్యం ప్రదర్శించారనే విమర్శలు వెల్లువెత్తాయి. పోస్టుమార్టం అనంతరం సాబ్జీ భౌతికకాయాన్ని అంబులెన్స్‌లోకి ఎక్కిస్తుండగా తల నుంచి రక్తం కారింది. దీంతో కుటుంబ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అసలు పోస్టుమార్టం ఏం చేశారని, ఒక ఎంఎల్‌సికే ఇలా చేస్తే సామాన్యుల పరిస్థితి ఏమిటని నిలదీశారు. దీంతో అధికారులు అప్రమత్తమై సాబ్జీ భౌతికకాయాన్ని మళ్లీ మార్చురీకి తీసుకెళ్లారు.

సాబ్జీ భౌతికకాయం ఏలూరు ఆశ్రం ఆసుపత్రికి తరలింపు

కుమార్తె అమెరికా నుంచి వచ్చాక ఏలూరులో అంత్యక్రియలు

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఉపాధ్యాయ ఎంఎల్‌సి షేక్ సాబ్జీ భౌతికకాయానికి భీమవరం ప్రభుత్వాసుపత్రిలో పోస్టుమార్టం పూర్తి చేసి శుక్రవారం రాత్రి ఏలూరులోని ఆశ్రం ఆసుపత్రికి తరలించారు. సాబ్జీ కుమార్తె అస్రిఫ్ అమెరికాలో ఉన్నారు. ఆమె ఆదివారం ఇక్కడకు చేరుకునే అవకాశం ఉంది. కుమార్తె వచ్చాక సాబ్జీ భౌతికకాయాన్ని ఏలూరులోని సాబ్జీ నివాసం వద్దకు తీసుకెళ్లి అనంతరం అంత్యక్రియలు నిర్వహించనున్నారు. ఆదివారం సాయంత్రం, లేదా సోమవారం ఉదయం అంత్యక్రియలు నిర్వహించే అవకాశం ఉంది.

సాబ్జీ మృతి తీరనిలోటు

ప్రభుత్వ విప్, ఎంఎల్ఎ గ్రంధి

భీమవరం రూరల్: ఎంఎల్‌సి షేక్ సాబ్జీ మరణం తీరని లోటని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎంఎల్ఎ గ్రంధి శ్రీనివాస్ అన్నారు. సాబ్జి మృతిపై ఆయన తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసి సంతాపం తెలిపారు.

సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమం తీవ్రతరం

ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర అధ్యక్షులు కె.పోశమ్మ

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

ఆశావర్కర్ల సమస్యల పరిష్కారానికి రెండు రోజులుగా కలెక్టరేట్ వద్ద ఆందోళన చేస్తున్నా అధికారులు స్పందించకపోవడంతో శుక్రవారం పెద్దఎత్తున ఆందోళన నిర్వహించారు. కలెక్టరేట్‌ను ముట్టడించడానికి వందలాదిమంది ఆశాలు ప్రదర్శనగా కలెక్టర్ కార్యాలయంలోకి వెళ్లేందుకు ప్రయత్నించారు. కలెక్టరేట్ బారికేడ్ వద్ద బైఠాయించి అధికారులు తమ వద్దకు రాకపోతే కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశావర్కర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర అధ్యక్షులు కె.పోశమ్మ మాట్లాడుతూ కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి పనిచేసిన ఆశావర్కర్లను సిఎం జగన్ చిన్నచూపు చూస్తున్నారన్నారు. సమస్యల పరిష్కారానికి రాష్ట్రవ్యాప్తంగా పోరాటాన్ని తీవ్రతరం చేస్తామని చెప్పారు. ఆశావర్కర్లు రెండు రోజులుగా ధర్నా నిర్వహిస్తూ అర్ధరాత్రి పూట జిల్లా కలెక్టరేట్ వద్ద నడిరోడ్డుపై నిద్రిస్తే జిల్లా అధికారులెవరూ పట్టించుకోలేదన్నారు. ఆశా వర్కర్లకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలన్నారు. విధి నిర్వహణలో చనిపోయిన ఆశావర్కర్లకు రూ.10 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. ఆశావర్కర్ల జాబ్‌తో సంబంధం లేని పనులు చెబితే తిరస్కరిస్తామన్నారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్.లింగరాజు, ప్రధాన కార్యదర్శి డిఎన్‌విడి.ప్రసాద్ మాట్లాడుతూ తక్షణమే పని భారం తగ్గించాలని డిమాండ్ చేశారు. ఆశావర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు కమల, రోజా, లోకేశ్వరి, కామేశ్వరి, కనకదుర్గ, మేరీ, పావని, పరమేశ్వరి, లలిత, అరుణ, విజయ, నాగ దుర్గ, పావని, నాగమణి నాయకత్వం వహించారు. సిఐటియు నగర అధ్యక్ష, కార్యదర్శులు బి.జగన్నాథం, వి.సాయిబాబు, ఆటో యూనియన్ జిల్లా కార్యదర్శి జె.గోపి పాల్గొని మద్దతు తెలిపారు. ఆశాల వద్దకు వచ్చిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి నాగేశ్వరరావుకు వినతిపత్రం అందించారు. సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

ఆందోళన చేస్తున్న ఆశావర్కర్లు

అంగన్‌వాడీల సమ్మె ఉధృతం

జిల్లాలో అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె శుక్రవారం నాలుగో రోజుకు చేరింది. సమ్మెలో భాగంగా పలు మండలాల్లో అంగన్‌వాడీలు నల్ల చీరలు ధరించి, కళ్లకు నల్ల రిబ్బన్లు కట్టుకుని నిరసన తెలిపారు. పలుచోట్ల వంటావార్పు, భిక్షాటన చేస్తూ నిరసన తెలిపారు. ర్యాలీగా వెళ్లి తహశీల్దార్, ఎంపిడిఒలకు వినతిపత్రాలు అందించారు. అంగన్‌వాడీలకు సిపిఎం, టిడిపి, జనసేన పార్టీలు మద్దతు తెలిపాయి. పలు చోట్ల అధికారులు అంగన్‌వాడీ కేంద్రాల తాళాలు పగలగొట్టారు. - 6లో

పోలవరం డిఎస్‌పిగా రత్నరాజు

ప్రజాశక్తి - పోలవరం

పోలవరం డిఎస్‌పిగా జి.రత్నరాజు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. విజయవాడలో సిఐగా విధులు నిర్వహిస్తున్న జి.రత్నరాజు ఉద్యోగోన్నతిపై పోలవరం డిఎస్‌పిగా వచ్చారు. జి.రత్నరాజును జిల్లా ఎంపిపిల సంఘం అధ్యక్షులు, పోలవరం ఎంపిపి సుంకర వెంకటరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.

డిఎస్‌పి రత్నరాజుకు శుభాకాంక్షలు తెలుపుతున్న వెంకటరెడ్డి

ఎంవిఆర్ విద్యార్థులకు సినీ గేయ రచయిత అభినందన

ప్రజాశక్తి - కొయ్యలగూడెం

అక్షరం ఆయుధం అంటూ ఎంవిఆర్ 1111 మంది విద్యార్థులచే ప్రదర్శించిన నృత్య ప్రదర్శనకు వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్, తాన బుక్ ఆఫ్ రికార్డ్స్, తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ సాధించిన విద్యార్థులను సినీ గేయ రచయిత అనంత శ్రీరామ్, తపన ఫౌండేషన్ వ్యవస్థాపకులు గారపాటి సీతారామాంజనేయ చౌదరి అభినందించారు. వారు ఎంవిఆర్ విద్యా నికేతన్‌కు విచ్చేసినట్లు ఎంవిఆర్ ప్రిన్సిపల్ మహేష్ తెలిపారు. విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో నిర్మల కిషోర్, వివేకానంద, బలం నరేష్ పాల్గొన్నారు.

సర్టిఫికెట్లు అందిస్తున్న అనంతశ్రీరామ్

ధాన్యం నమూనాల సేకరణ

ప్రజాశక్తి - ఏలూరు టౌన్

తుపాను కారణంగా దెబ్బతిన్న ధాన్యాన్ని కేంద్ర బృందం సభ్యులు శుక్రవారం దెందులూరులో పరిశీలించారు. రాశుల నుంచి ధాన్యం నమూనాలను సేకరించారు. కేంద్రం బృందంలోని ఐజిఎంఆర్ఎస్ఐ సాంకేతిక అధికారి డాక్టర్ బాసంత, ఎఫ్‌సిఐ క్వాలిటీ కంట్రోల్ మేనేజర్ టి.వెంకటసారధి ఉన్నారు. జిల్లా వ్యవసాయ అధికారి వై.రామకృష్ణ పాల్గొన్నారు.

సైబర్‌నేరాలపై అవగాహన అవసరం

ప్రజాశక్తి - మండవల్లి

సైబర్‌నేరాలపై అవగాహన పెంచుకుని అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఇండియన్ బ్యాంక్ మేనేజర్ బొంతు దుర్గారావు అన్నారు. స్థానిక విశ్వభారతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై సైబర్ నేరాల నియంత్రణపై ఆర్థిక అక్షరాస్యతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థి దశ నుంచే సైబర్ నేరాలపై అవగాహన పెంచుకుని తల్లిదండ్రులకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక సభ్యులు ఎల్ఎస్.భాస్కరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉద్యోగుల గ్రీవెన్స్ అర్జీలను త్వరగా పరిష్కరించాలి

ప్రజాశక్తి - ఏలూరు

ఉద్యోగుల గ్రీవెన్స్‌లో వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని డిఆర్‌ఒ ఎం.వెంకటేశ్వర్లు సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఏలూరు కలెక్టరేట్‌లో శుక్రవారం నిర్వహించిన ఉద్యోగుల గ్రీవెన్స్ కార్యక్రమంలో తొమ్మిది మంది ఉద్యోగుల నుంచి డిఆర్‌ఒ అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సకాలంలో ఎలాంటి ఆలస్యం లేకుండా ఉద్యోగుల అర్జీలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులను పరీక్షిస్తున్న వైద్యులు

ఎక్స్‌పర్ట్ డెంటల్ కేర్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం

ప్రజాశక్తి - ఏలూరు

స్థానిక సిద్ధార్థ విద్యాలయ హైస్కూలులో ఎక్స్‌పర్ట్ డెంటల్ కేర్ ఆధ్వర్యంలో శుక్రవారం దంత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలందరికీ డాక్టర్ ఎస్.శ్రీహర్ష ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహించారు. అవసరమైనవారికి మందులు, పేస్టులు ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమంలో ఛైర్మన్ కె.సురేష్‌బాబు, ప్రిన్సిపల్ పిఎస్ఆర్.కుమార్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.


విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న రామకృష్ణ, సొగటనియోగి

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి

ప్రజాశక్తి - చింతలపూడి

విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని చింతలపల్లి సర్పంచి రామకృష్ణ, గోద్రేజ్ పామాయిల్ ఫ్యాక్టరీ సిఐఒ సొగట నియోగి అన్నారు. పట్టణంలో వివిధ క్రీడల్లో రాణించిన విద్యార్థులకు శుక్రవారం బహుమతులు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భూ హక్కు చట్టం రద్దు చేయాలి

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

సన్న, చిన్నకారు రైతులకు నష్టం వాటిల్లే భూ హక్కు చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించాలని రెవెన్యూ అధికారుల పరిధిలో కాకుండా సివిల్ కోర్టుల పరిధిలోనే భూ వివాదాలకు సంబంధించిన కేసులు పరిష్కరించాలని కోరారు. భూ హక్కు చట్టం వల్ల నష్టపోయేది పేద ప్రజలేనన్నారు. రాజ్యాంగ విరుద్ధంగా భూస్వామ్య వ్యవస్థను తీసుకురావడానికి ప్రభుత్వాలు ప్రయత్నిస్తున్నాయన్నారు. ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలను ప్రజలు అర్థం చేసుకొని తిప్పికొట్టాలని పేర్కొన్నారు.

విద్యుత్ పొదుపునకు ప్రాధాన్యత ఇవ్వాలి

ప్రజాశక్తి - భీమడోలు

ఒక యూనిట్ విద్యుత్ వినియోగం రెండు యూనిట్ల విద్యుత్ ఉత్పత్తికి సమానమని, దీని దృష్టిలో పెట్టుకుని విద్యుత్‌ను పొదుపుగా వాడుకోవడానికి ప్రాధాన్యత ఇవ్వాలని ట్రాన్స్‌కో భీమడోలు ఎడి ఇ గోపాలకృష్ణ కోరారు. మండలంలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల కార్యక్రమాలు ఈ నెల 20వ తేదీ వరకు నిర్వహిస్తున్నారు. ఈ సేవల్లో భాగంగా వివిధ కార్యక్రమాలను ఏర్పాటు చేయనున్నారు. విద్యుత్ పొదుపుపై ప్రజలకు అవగాహన కల్పించే ఏర్పాట్లు చేస్తున్నారు. దీనిలో భాగంగా శుక్రవారం భీమడోలు హైస్కూల్ కేంద్రంగా విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖన పోటీలను నిర్వహించారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ఈ నెల 20న జరిగే ప్రోత్సాహక బహుమతులు అందిస్తామని తెలిపారు. ట్రాన్స్‌కో భీమడోలు ఎఇ రామస్వామి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు బి.శ్రీనివాసరావు, విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

రైతుభరోసా కేంద్రం పరిశీలన

ప్రజాశక్తి - చింతలపూడి

తుపాన్ వల్ల నష్టపోయిన పంట అంచనా వేయాలని చింతలపూడి సబ్ డివిజన్ ఇన్‌ఛార్జి వ్యవసాయ ఉప సంచాలకులు బుజ్జిబాబు అన్నారు. పట్టణంలో ఆర్‌బికె కేంద్రాన్ని ఆయన శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఇ క్రాప్ చేయించుకోవాలని చెప్పారు.

సిఎస్‌టిఎస్ విద్యార్థుల మెగా సేవా శిబిరం

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం

స్థానిక ఛత్రపతి శివాజీ త్రిశతజయంతి ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథక ఆధ్వర్యంలో విద్యార్థులతో మెగా సేవా క్యాంపు ఏర్పాటు చేస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.ప్రసాద్‌బాబు తెలిపారు. కళాశాల జాతీయ సేవా సమితి వారిచే మెగా క్యాంపును శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ప్రసాద్‌బాబు మాట్లాడుతూ శుక్రవారం నుంచి పది రోజులపాటు మెగా క్యాంపు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ విభాగ అధిపతి నిట్ట వినయ్, ఎన్ఎస్ఎస్-2 విభాగాధిపతి గల్లా శ్రీనివాసరావు, కళాశాల అధ్యాపకులు ఎం.మధు, యు.వెంకటాచార్యులు, డాక్టర్ సిహెచ్.ఐవరీ నారాయణ, పివిఎస్.రావు, పి.హనుమంతరావు, ఎం.శ్రీనివాసరావు, సిహెచ్.రమాదేవి, కెవివి.శిరీష పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం

విద్యార్థులకు చట్టాలపై అవగాహన అవసరమని జిల్లా విజిలెన్స్ కమిటీ డైరెక్టర్ డాక్టర్ పంటపల్లి విజయలక్ష్మి అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో వినియోగదారుల క్లబ్ ఏర్పాటు చేసి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు లోవకుమారి అధ్యక్షత వహించగా కార్యదర్శి విజయలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యులు పోల్నాటి బాబ్జి, కౌన్సిలర్లు, పేరెంట్స్ కమిటీ సభ్యులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

'సిఎంగా మళ్లీ జగన్‌ను గెలిపించుకోవాలి'

ప్రజాశక్తి - ఏలూరు

2019 ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన సంక్షేమ పథకాలకు రెట్టింపు పథకాలు ఇచ్చి, మరిన్ని సంక్షేమ పథకాల మ్యానిఫెస్టోతో ఎన్నికలకు వస్తున్న సిఎం జగన్‌ను మళ్లీ సిఎంగా గెలిపించుకోవాలని నగరపాలక సంస్థ కో-ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు అన్నారు. స్థానిక తొమ్మిదో డివిజన్ పిలాన్‌పేట 58వ సచివాలయం ఆధ్వర్యంలో రాష్ట్రానికి సిఎంగా మళ్లీ జగనే ఎందుకు కావాలి కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్ఎంఆర్ పెదబాబు హాజరై మాట్లాడారు. కార్యక్రమానికి డివిజన్ కార్పొరేటర్ సబ్బన శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు.

రాయితీపై మినుము విత్తనాలు పంపిణీ

ముదినేపల్లి : మండలంలో తుపానుకు దెబ్బ తిన్న మినుము రైతులకు 80 శాతం రాయితీతో విత్తనాలు అందిస్తున్నట్లు ఎడిఎ జి.వెంకటలక్ష్మి తెలిపారు. ముదినేపల్లిలోని వ్యవసాయ శాఖ కార్యాలయం వద్ద రైతులకు విత్తనాలు పంపిణీ చేశారు. మండలం లోని బొమ్మినంపాడు, పెయ్యేరు గ్రామాల్లో జరిగిన రాయితీ విత్తనాల సరఫరా కార్యక్రమంలో వెంకటలక్ష్మి, మండల వ్యవసాయాధికారి బి.వేణుమాధవ్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్కులేషన్ వివరాల కోసం సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్కులేషన్ వివరాల కోసం సెల్: 83339 88814

అంగన్‌వాడీల సమ్మె ఉధృతం

తమ సమస్యలు పరిష్కరించాలని అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె శుక్రవారంతో నాలుగోరోజుకు చేరుకుంది. పలుచోట్ల అంగన్‌వాడీలు మోకాళ్లపై నిల్చుని నిరసన తెలిపారు. పలుచోట్ల వంటావార్పు, భిక్షాటన చేస్తూ నిరసన తెలిపారు. ర్యాలీగా వెళ్లి తహశీల్దార్, ఎంపిడిఒలకు వినతిపత్రాలు అందించారు. అంగన్‌వాడీలకు సిపిఎం, టిడిపి, జనసేన పార్టీలు మద్దతు తెలిపాయి.

ఏలూరులో...

నూజివీడులో...

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

కలెక్టర్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీ కార్యకర్తల సమ్మె శిబిరాన్ని సిఐటియు నగర అధ్యక్షులు బి.జగన్నాథరావు శుక్రవారం సందర్శించారు. అంగన్వాడీలు నల్ల చీరలతో ఒంటి కాలిపై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జగన్నాథరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరి వీడనాడి అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు దుర్గాభవాని, కార్యదర్శి టి.రజిని, సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి వి.సాయిబాబు పాల్గొన్నారు. అంగన్వాడీ కార్యకర్తల సమ్మెకు కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజనాల రామ్మోహన్‌రావు మద్దతు తెలిపారు.

ద్వారకాతిరుమల :తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరాహార దీక్ష చేస్తున్న అంగన్‌వాడీ టీచర్లను, కార్యకర్తలను జనసేన గోపాలపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి సువర్ణరాజు కలిసి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన మండలాధ్యక్షులు మూర్తి, నాయకులు శేఖర్, పవన్, తులసి, సాయి, ప్రకాష్, చిలుకూరి నరేష్, శ్రీనివాసరావు, రాజేష్, సత్తిబాబు, అంగన్‌వాడీ టీచర్లు, కార్యకర్తలు మధ్యాహ్నపు అనంతలక్ష్మి, కె.నాగలక్ష్మి, డి.తులసి, కె.సుధ, కె.హేమలత పాల్గొన్నారు.

బుట్టాయగూడెం : అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని చేపట్టిన సమ్మెలో నాలుగో రోజు శుక్రవారం తహశీల్దార్ కార్యాలయం నుంచి ఎంపిడిఒ కార్యాలయం వద్దకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఇఒపిఆర్‌డి శ్రీహరికి వినతిపత్రం అందించారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయం ఎదుట మోకాళ్లపై నిలబడి భిక్షాటన చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మొడియం నాగమణి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కృపమణి, పుష్ప, రామలక్ష్మి, మరమ్మ, భూదేవి, రమయమ్మ, నూర్జహాన్, మున్ని, పార్వతి, నిర్మల పాల్గొన్నారు.

చింతలపూడి : అంగన్‌వాడీ కేంద్రాల తాళాలు పగలకొడితే బ్యాలెట్ బాక్సులు బద్దలుకొడతామని అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ ప్రాజెక్ట్ అధ్యక్షులు సరోజిని హెచ్చరించారు. చింతలపూడిలో అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ జెఎసి ఆధ్వర్యంలో చెవిలో పువ్వు, నల్లటి వస్త్రాలు ధరించి నిరసన తెలిపారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఆర్ఐ కాంతమ్మకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్‌విఎస్.నారాయణ, మండలాధ్యక్షులు నత్తా వెంకటేశ్వరరావు, ఎఐటియుసి నాయకులు పాల్గొన్నారు. అంగన్‌వాడీల సమ్మెకు టిడిపి నియోజకవర్గ యువ నాయకురాలు లీలా ప్రశాంతి, టిడిపి నియోజకవర్గ మాజీ కన్వీనర్ ముత్తారెడ్డి, జనసేన మండల అధ్యక్షులు చీదారాల మధుబాబు మద్దతు తెలిపారు.

చాట్రాయి : చాట్రాయిలో అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్లు నల్ల చీరలు ధరించి నిరసన తెలిపారు. సిఐటియు మండల నాయకురాలు మేడిపల్లి హెూలీమేరీ మద్దతు తెలిపారు. తహశీల్దార్ కార్యాలయం వద్ద సమ్మె శిబిరాన్ని జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు సందర్శించి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉయ్యాల దిలీప్‌కుమార్, మోదుగు చిన్న వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఆగిరిపల్లి : ఆగిరిపల్లిలోని పెద్ద కొళాయి సెంటర్ వద్ద అంగన్వాడీలు నోటికి నల్ల రిబ్బన్లు ధరించి మానవహారం నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయ పిఒఎల్ఆర్ ఆర్ఐ నాంచారమ్మకు వినతిపత్రం అందించారు. సిపిఎం మండల కార్యదర్శి చాకిరి శివనాగరాజు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు సత్తు కోటేశ్వరరావు, ముత్యాల నరేష్, అంగన్వాడీ కార్యకర్తలు అన్నమ్మ, అనురాధ, పుల్లమ్మ, కరుణ, రూప, జ్యోతి, రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

కొయ్యలగూడెం : కొయ్యలగూడెంలో అంగన్‌వాడీలు తహశీల్దార్‌కు వినతిపత్రం అందించేందుకు కార్యాలయానికి ర్యాలీగా వెళ్లగా అక్కడ తహశీల్దార్ లేరు. అక్కడినుంచి ఎంపిడిఒ కార్యాలయానికి వెళ్లగా అక్కడ కూడా ఎంపిడిఒ లేకపోవడంతో ఎఒకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధ్యక్షులు కె.శివరత్నకుమారి, జె.నాగవేణి, పద్మజ, అడపా జ్యోతి, కె.భవాని పాల్గొన్నారు.

ఉంగుటూరు : అంగన్‌వాడీల న్యాయబద్ధ డిమాండ్లు సాధించేంతవరకూ వారివెంట ఆందోళనలో ఉంటామని ఉంగుటూరు మండలానికి చెందిన టిడిపి సర్పంచులు అన్నారు. ఉంగుటూరులో సమ్మె శిబిరాన్ని వారు సందర్శించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. టిడిపి ఉంగుటూరు నియోజకవర్గ సర్పంచుల నాయకురాలు, చేబ్రోలు సర్పంచి లక్ష్మీసునీత మాట్లాడారు. ఉంగుటూరు, తల్లాపురం, గొల్లగూడెం, కైకరం సర్పం చులు బండారు సింధు, పసుపులేటి నరసింహారావు, ల గోపీ, వెంకట శ్రీనివాసరావు పాల్గొన్నారు. శిబిరంలో ఉన్న వారికి సర్పంచులు శీతల పానీయాలను అందించారు.

భీమడోలులో...

జీలుగుమిల్లి : మండలంలో అంగన్‌వాడీ కేంద్రాలను మూసివేసి భిక్షాటన చేస్తూ నిరసన తెలిపారు. అనంతరం రహదారిపై ర్యాలీగా వెళ్లి జగదాంబ సెంటర్‌లో మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి తెల్లం దుర్గారావు, అప్పారావు, సిఐటియు కార్యదర్శి కొండలరావు మద్దతు పలికారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ నాయకురాలు నాగమణి, ఎస్తేరు, సరళ, జ్యోత్స్న పాల్గొన్నారు.

నూజివీడు టౌన్ : నూజివీడు పట్టణంలో అంబేద్కర్ బొమ్మ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి జి.రాజు, పట్టణ అధ్యక్షులు ఎన్ఆర్.హనుమాన్, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు ఆదిలక్ష్మి, మణి, పద్మ, విజయలక్ష్మి, లక్ష్మి, జ్యోతి, గ్లోరీ పాల్గొన్నారు.

మండవల్లి : సమ్మె శిబిరం వద్ద వంటావార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. టిడిపి నాయకులు కొడాలి వినోద్ అంగన్వాడీలకు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లు పాల్గొన్నారు.

భీమడోలు : భీమడోలు సాయిబాబా ఆలయ సమీపంలో శిబిరం వద్ద అంగన్వాడీలు మోకాళ్లపై నిల్చుని, కళ్లకు గంతలు కట్టుకుని నిరసన తెలిపారు. శిబిరాన్ని యూనియన్ జిల్లా అధ్యక్షురాలు విజయలక్ష్మి సందర్శించారు. అనంతరం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఉభయ గోదావరి జిల్లా ఉపాధ్యాయ ఎంఎల్‌సి షేక్ సాబ్జీ మృతి పట్ల సంతాపం తెలిపారు.

టి.నరసాపురం : స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ జెవి.సుబ్బారావుకు, ఎంపిడిఒ కార్యాలయంలో సత్యనారాయణకు వినతిపత్రాలు అందించారు. అనంతరం కార్యాలయాల ఎదుట ఆందోళన చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు అనుమాలు మురళి, సిఐటియు నాయకులు, కార్యకర్తలు బి.ఫణివర్ధిని, ఎన్.మార్తమ్మ, ఎం.సత్యవతి, కె.బాబీ, జి.రామదుర్గ, బి.అచ్చులమ్మ పాల్గొన్నారు.

ముదినేపల్లి : అంగన్వాడీ కార్యకర్తలు ముదినేపల్లిలో వంటావార్పు నిర్వహించారు. టిడిపి నియోజకవర్గ యువనేత కొడాలి వినోద్, మాజీ ఎంపిపి వీరమల్లు నరసింహరావు, మహిళా నాయకురాల కె.పద్మ వంటావర్పు కార్యక్రమంలో పాల్గొని మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకురాలు అరుణ, చిన్నం మాధవ, పద్మ పాల్గొన్నారు.

కలిదిండి : స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఎదుట శిబిరం వద వంటావార్పు చేపట్టారు. తహశీల్దార్ వంశీ, ఎంపిడిఒ దినతేజ్‌లకు వినతిపత్రం అందించారు. సిఐటియు మండల అధ్యక్షులు షేక్ అబిదా బేగం, కార్యదర్శి జక్కుల మహేష్, ఉపాధ్యక్షులు చిన్నం శ్రీకాంత్, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి శేషపు మహంకాళిరావు, అంగన్వాడీ సంఘం నాయకులు జక్కంశెట్టి మేనకలక్ష్మి, కొప్పినీడి రమాదేవి పాల్గొన్నారు. ఎంఎల్‌సి సాబ్జీ మృతికి సంతాపం తెలిపారు.

ముసునూరు : మండలంలోని ముసునూరు గ్రామ సచివాలయంలో అంగన్‌వాడీల నిరసన కార్యక్రమానికి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు నిమ్మగడ్డ నర్సింహ మద్దతు తెలిపారు. టిడిపి మండల నాయకులు రాపర్ల ప్రతాప్, రాపర్ల బాలకృష్ణ, కాట్రేనిపాడు సర్పంచి సుహాసని మోహనరావు, ముసునూరు సర్పంచి కోండేటి విజయలక్ష్మి బాబి, కోండిబోయిన నాగేశ్వరరావు, తోట శ్రీనివాసరావు మద్దతు తెలిపారు. అంగన్‌వాడీల ర్యాలీగా వెళ్లి తహశీల్దార్ దాసరి సుధకు, ఎంపిడిఒ జి.రాణికి వినతపత్రాలు అందించారు.

జంగారెడ్డిగూడెం : సిఐటియు పట్టణ అధ్యక్షులు పసల సూర్యరావు అధ్యక్షతన కొనసాగిన అంగన్వాడీల సమ్మెలో భాగంగా ఆర్‌డిఒ కార్యాలయం నుంచి ఎంపిడిఒ కార్యాలయం వరకు నిరసన ర్యాలీ నిర్వ హించారు. ఎంపిడిఒ ప్రసాద్‌కు వినతిపత్రం అందించారు.

పోలవరం : స్థానిక ఎంపిడిఒ కార్యాలయం ఎదురుగా నల్ల చీరలు ధరించి నిరసన తెలిపినట్లు మండల కార్యదర్శి పిఎల్ఎస్.కుమారి అన్నారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి గుడెల్లి వెంకట్రావు, బొరగం భూ చంద్రావు, గిరిజన సంఘం మండల కార్యదర్శి మాట్లాడారు. ఎంఎల్‌సి షేక్ సాబ్జీ మృతికి చింతస్తూ నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు, అంగన్‌వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

తాళాలు పగలగొట్టిన అధికారులు

చాట్రాయి :మండలంలోని పర్వతాపురం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాలకు వేసి ఉన్న తాళాలను ప్రభుత్వం అధికారులు పగలకొట్టారు. రెవెన్యూ, గ్రామ సచివాలయ సిబ్బందికి బాధ్యతలు అప్పగించారు. ఎంపిడిఒ కె.దుర్గాప్రసాద్, సచివాలయ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, ఇఒపిఆర్‌డి మురళీకృష్ణ తాళాలు పగలకొట్టారు.

కొయ్యలగూడెం : మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాల తాళాలను గురువారం అర్ధరాత్రి అధికారులు పగలకొట్టారు. పరింపూడిలో తాళాలు పగలకొడుతుండగా ఇంటి యజమానులు, స్థానికులు అడ్డుకున్నారు. తాళాలు పగలకొట్టినవారిపై కేసు నమోదు చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శుక్లబోయిన రాంబాబు, అంగన్‌వాడీలు డిమాండ్ చేశారు.

జంగారెడ్డిగూడెం : మండలంలోని గురవాయిగూడెంలో తాళాలు పగలకొట్టి అంగన్‌వాడీ కేంద్రం తెరిచారు. గురవాయిగూడెం సర్పంచి గుబ్బల సత్యవేణి, ఎంపిటిసి సభ్యులు రమారెడ్డి తాళాలను పగలకొట్టారు. గ్రామ సచివాలయ సిబ్బంది మహిళా పోలీసుల సమక్షంలో అంగన్‌వాడీ కేంద్రం నిర్వహించారు.

కలిదిండి : మండలంలోని ఆరుతెగలపాడు, చింతలమోరు, కోరుకొల్లు 1, 2, 3, 4, 5, 6, చైతన్యపురం, కోట కలిదిండి 1, 2, 3, మిలటరీ పేట, కొండంగి మెయిన్, పెదలంక ఎస్‌సి సెంటర్ అంగన్‌వాడీ కేంద్రాల తాళాలను మహిళా పోలీస్, విఆర్ఒ, పంచాయతీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది, అంగన్వాడీ సూపర్ వైజర్ల సమక్షంలో పగలకొట్టారు.

ఉంగుటూరు : అధికారులను అడ్డుకుంటున్న తల్లులు

ముదినేపల్లి : మండలంలోని దేవపూడి, కొత్తపల్లి, వణుదుర్రు గ్రామాల్లో అంగన్వాడీ కేంద్రాలకు వేసి ఉన్న తాళాలను సచివాలయ ఉద్యోగులు, మహిళా పోలీస్ పగలగొట్టి కొత్త తాళాలు వేయించారు.

అధికారులను అడ్డుకున్న తల్లులు, బాలింతలు, గర్భిణులు

ఉంగుటూరు : అంగన్‌వాడీల కేంద్రాలను బలవంతంగా తెరిపించేందుకు అధికారులు ప్రయత్నించారు. 182 సెంటర్‌ను ఎంపిడిఒ ప్రేమాన్విత, ఎంఇఒ శ్రీనివాసరావు, పంచాయతీ సెక్రటరీ గిరిధర్, సచివాలయ సిబ్బంది ఆధ్వర్యంలో తాళాలు పగలగొట్టారు. కొత్త ఉంగు టూరు అంగన్‌వాడీ కేంద్రాన్ని తెరిచేందుకు అధికారులు వెళ్లగా గ్రామస్తులు, తల్లులు, బాలింతలు, గర్భిణులు అడ్డు కున్నారు. దీంతో అధికారులు వెనక్కి వెళ్లాల్సి వచ్చింది.

ఎంఎల్‌సి షేక్ సాబ్జీ మృతికి సంతాపం

నిడమర్రు :ఉభయ గోదావరి జిల్లాల ఎంఎల్‌సి షేక్ సాబ్జీ రోడ్డు ప్రమాదంలో మృతి చెందారని తెలియగానే అంగన్‌వాడీలు సమ్మె విరమించారు. షేక్ సాబ్జీ చిత్రపటానికి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు నారపల్లి రమణరావు పూలమాల వేసి నివాళులర్పించారు. అంగన్‌వాడీలు మౌనం పాటించి సంతాపం తెలిపారు. ఆర్.రామలక్ష్మి, ఎ.నాగమణి, ఎం.నాగేశ్వరి, ధనలక్ష్మి కుమారి, స్వరాజ్యలక్ష్మి నాయకత్వం వహించారు.

జీలుగుమిల్లి : ఎంఎల్‌సి షేక్ సాబ్జీ మృతి పట్ల సిపిఎం, అంగన్‌వాడీ కార్యకర్తలు సంతాపం తెలిపారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జాతీయ రహదారిపై ఆయన చిత్రపటంతో మానవ హారం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కార్యదర్శి తెల్లం దుర్గారావు, కొండలరావు, అప్పారావు, సీతారామయ్య, పాల్గొన్నారు.

బుట్టాయగూడెం : ఎంఎల్‌సి సాబ్జీ మృతికి చింతిస్తూ బుట్టాయగూడెం అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ సిఐటియు, గిరిజన సంఘం నాయకులు సంతాపం తెలిపారు. వారి కుటుంబానికి సానుభూతి తెలిపారు.

ఉంగుటూరు : ఉపాధ్యాయ ఎంఎల్‌సి షేక్ సాబ్జీ అకాల మృతిపై అంగన్‌వాడీలు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. కార్మిక, ఉద్యోగులు, అంగన్‌వాడీ సంక్షేమం కోసం పోరాటం చేసే సాబ్జీ మృతి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు.

పొట్టి శ్రీరాములు ఆశయాలు స్ఫూర్తిదాయకం

ప్రజాశక్తి - ఏలూరు

ఆంధ్ర రాష్ట్ర సాధనకు అమరుడైన అమరజీవి కీర్తిశేషులు పొట్టి శ్రీరాములు తెలుగు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటారని జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వర్లు అన్నారు. కలెక్టరేట్‌లోని గౌతమీ సమావేశ మందిరంలో అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సభ ఏలూరు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వర్లు, బిసి వెల్ఫేర్ ఆఫీసర్ ఆర్‌వి.నాగరాణి, బిసి కార్పొరేషన్ ఇడి ఎన్.పుష్పలతతో కలిసి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డిఆర్‌ఒ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు ఆశయాలు తెలుగువారందరికీ సదా స్ఫూర్తిదాయకంగా నిలిచి ముందుకు నడిపిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ట్రెజరీ ఆఫీసర్స్ ఎస్‌టిఒ జి.గణేష్‌బాబు, బి.సాంబశివరావు, డిఇఒ ఎం.మురళీకృష్ణ, బిసి హాస్టల్ వార్డెన్స్, బిసి వెల్ఫేర్ సిబ్బంది, కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది పాల్గొని పొట్టిశ్రీరాములు చిత్రపటానికి నివాళులర్పించారు.

కొయ్యలగూడెం : కొయ్యలగూడెంలో పొట్టి శ్రీరాములు విగ్రహానికి టిడిపి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గంగిరెడ్ల మేఘలాదేవి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు రామకృష్ణ, మధన్, టిడిపి మహిళ నాయకులు పాల్గొన్నారు.

జంగారెడ్డిగూడెం : పొట్టి శ్రీరాములు వర్ధంతి కార్యక్రమాన్ని టిడిపి ఆధ్వర్యంలో నిర్వహించారు. టిడిపి పట్టణ అధ్యక్షులు రావురి కృష్ణ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి మాజీ ఎంఎల్ఎ మురళి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఆగిరిపల్లి : అమరజీవి పొట్టి శ్రీరాములు చిరస్మరణీయుడని, ఆంధ్రరాష్ట్ర అవతరణలో కీలకపాత్ర పోషించిన మహోన్నత వ్యక్తి అని జెడ్‌పిటిసి సభ్యులు పిన్నిబోయిన వీరబాబు అన్నారు. ఆగిరిపల్లి ప్రభుత్వ హోమియో వైద్యశాలలో పొట్టి శ్రీరాములు వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ పి.శంకరరావు, వైద్యాధికారి డి.రజిత, ఎస్‌బిఐ మేనేజర్, ఎస్.సునీల్, చంద్రమౌళేశ్వరరావు, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

సమీక్షకు పూర్తి వివరాలతో హాజరవ్వాలి

భీమడోలు :వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల గురించి పూర్తిస్థాయి వివరాలతో నెలవారీ సమీక్షా సమావేశానికి హాజరు కావాలని భీమడోలు మండల ప్రత్యేకాధికారి, ఆర్‌డిఒ ఎన్ఎస్‌కె.ఖాజావలీ కోరారు. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో శుక్రవారం ఆర్‌డిఒ ఆధ్వర్యంలో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సుమారు ఎనిమిది శాఖల పనితీరుపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గృహ నిర్మాణ సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన హౌసింగ్ మేళా కార్యక్రమంలో భాగంగా నిర్ణీత లక్ష్యం మేరకు 479 నివాస గృహాల నిర్మాణాలను జనవరి నెలాఖరులోగా అన్నివిధాలా పూర్తి చేయాలని కోరారు. ప్రాధాన్యతా భవనాల నిర్మాణాలకు ఇబ్బందిగా ఉన్న కోర్టు వివాదాలను పరిష్కరించేందుకు సహకరించాలని కోరారు. దుద్దేపూడిలో గృహ నిర్మాణాలకు కేటాయించిన ఇళ్ల స్థలాలు లోతట్టు ప్రాంతంలో ఉన్న కారణంగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సూచించారు.

వైవాక సొసైటీ ఛైర్మన్‌గా రామకృష్ణ

ప్రజాశక్తి - ముదినేపల్లి

మండలంలోని వైవాక గ్రామ పిఎసిఎస్ నూతన ఛైర్మన్‌గా నీలపాల రామకృష్ణ శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపిపి రామిశెట్టి సత్యనారాయణ విచ్చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి నున్న పద్మావతి, కలిదిండి మార్కెట్ యార్డ్ వైస్ ఛైర్మన్ బత్తిన కిషోర్, బిసి నాయకులు కోమటి విష్ణువర్ధన్, సొసైటీ మాజీ ఛైర్మన్ పైడపాటి వెంకటరమణ, వైస్ సర్పంచి కూర్మ సామ్యూల్, డైరెక్టర్స్ లేళ్ల వీర వెంకట్రావు, నగుళ్ల రంగారావు, సిఇఒ రామాంజనేయులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

మండవల్లి :పెండింగ్‌లో ఉన్న జీతాలను వెంటనే విడుదల చేసి తమను ఆదుకోవాలని, లేకపోతే విధులు బహిష్కరిస్తామని సమగ్ర శిక్ష విద్యా విభాగం కాంట్రాక్ట్ ఉద్యోగులు చెప్పారు. ఈ మేరకు కాంట్రాక్టు ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మండవల్లి మండల విద్యుత్ శాఖాధికారులు రామారావు, రత్నసునాధంలకు శుక్రవారం వినతిపత్రం అందించారు.

ఓటు హక్కు నమోదుపై అవగాహన

జంగారెడ్డిగూడెం :మండలంలోని చక్రదేవరపల్లిలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర గ్రామ సర్పంచి సాయల సత్యనారాయణ అధ్యక్షతన శుక్రవారం ఓటు హక్కు నమోదుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సత్యనారయణ మాట్లాడుతూ 18 ఏళు నిండినవారందరూ తప్పనిసరిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం ఉపాధి హామీ చట్టంలో వంద రోజులు పూర్తి చేసుకున్న నలుగురు ఉపాధి హామీ కూలీలను సత్కరించారు. ముగ్గురు గర్భిణులకు శ్రీమంతాలు చేశారు.

యువతకు వాలీబాల్ కిట్లు అందజేత

పోలవరం :టిబిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తెల్లం బాలరాజు ఆదేశాల మేరకు మండలంలోని చేగొండపల్లిలో వాలీబాల్ కిట్లను యువతకు అందించారు. ఈ కార్యక్రమంలో వైసిపి పోలవరం యువ నాయకులు పొడుం శ్యామ్‌కుమార్, పోలవరం మండల సచివాలయ కన్వీనర్ మాదేపల్లి సాయి రామకృష్ణ, ఈదేపల్లి వెంకట గణేష్ పాల్గొన్నారు.

పాస్‌పోర్టు పోయినది

GUBBALA MUTYALA RAO అను నాకు విశాఖపట్నం పాస్‌పోర్టు కార్యాలయం అధికారులు ది.05-09-2022న W2915146 నెంబరు గల పాస్‌పోర్టు మంజూరుచేసారు. సదరు పాస్‌పోర్టు జిరాక్స్ కాపీలు తీయించుకునేందుకు ది.04-12-2023 న లక్ష్మణేశ్వరం గ్రామం నుండి నరసాపురం పట్టణం, మెయిన్‌రోడ్‌కు వెళ్తుండగా నా ఒరిజినల్ పాస్‌పోర్టు పోయినది. గాన, నా పాస్‌పోర్టు ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది చిరునామాకు అందించగలరని కోరుతున్నాను.

GUBBALA MUTYALA RAO
S/o. G. Brahmaji Rao
D.No.2-266, Devuni Thota, Lakshmaneswara Post
Narasapuram Mandal, W.G.Dt, A.P.

వేలం ప్రకటన

మహారాజశ్రీ అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, ఏలూరు నందు
ఇ.పి.నెం. 131/2015 ఇన్ ఒ.యస్.నెం.1297/2013

బిట్వీన్ :
అవుతు మధుసూధనరెడ్డి - డి.హెచ్.ఆర్.
మరియు
శ్రీమతి బొర్రా కృష్ణవందన - జె.డిఆర్.

పై నెంబరు గ్రంధము నందు డిక్రీ బాకీ వగైరాలు వసూలు నిమిత్తము గాను యీ దిగువ షెడ్యూలు దాకలా జె.డిఆర్ గారికి చెందిన ఆస్థిని ది.05-01-2024వ తేదీ ఉదయం గం.10-30ని॥ల సమయం నుంచి పై కోర్టు వారి యెదుట వేలం వేయుదురు. ఆసక్తి గల పాటదారులు వేలంలో పాల్గొనవచ్చును. మిగిలిన వివరాలకు కోర్టు నజారత్‌లో గాని, డి.హెచ్ఆర్ తరపున న్యాయవాది గారిని గాని సంప్రదించి తెలుసుకొనవచ్చును.

షెడ్యూలు

లోగడ పశ్చిమగోదావరి జిల్లా, ప్రస్తుతం ఏలూరు జిల్లా, ఏలూరు సబ్-డి, పెదవేగి మండలం, రామశింగవరం గ్రామ పంచాయితీ ఆర్.యస్.నెం. 88/3ఎ, 17ఎ నందలి య.2-00ట్లు వ్యవసాయ మెట్ట భూమికి హద్దులు ॥
తూర్పు - నడకదారి కొంత, కొడాలి రాఘవయ్య గారి భూమి కొంత మరియు తుంపాల అప్పారావు గారి భూమి కొంత వరకు
దక్షిణం - బొర్రా కృష్ణవందన గారి స్థలం
పడమర-బంగారు వెంకటేశ్వరరావు మరియు ఇ.రాము గార్ల భూమి
ఉత్తరం - మొమమ్మద్ షఫీవుల్లా గారి భూమి
యీ హద్దుల మధ్య య.2-00ట్లు భూమిని సమస్త యీజుమెంటరీ మరియు సర్వ హక్కులతో సహా వేలం వేయబడును.

డి.హెచ్ఆర్ గారి విలువ : రూ. 8,00,000/-లు
జె.డిఆర్. గారి విలువ : పేర్కొనబడలేదు.
అమీనా గారి విలువ : రూ.8,50,000/-లు

సబ్ రిజిస్ట్రారు గారి మార్కెట్ విలువ రీత్యా ఎకరా 1కి రూ.15,00,000/-లు విలువ కలిగియున్నది. వేలం సమయమందు పాట ప్రారంభ ధర కోర్టు వారు నిర్ణయించుదురు.

షెడ్యూలు ఆస్థి మీద ఎటువంటి ఎన్‌కంబరెన్స్ లేవు.
(కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

గమనిక : షెడ్యూలు ఆస్థిని కోర్టు వారు జప్తు చేసిన పిదప జె.డిఆర్ అయిన బొర్రా కృష్ణవందన ఆమె కుమార్తె అయిన ముదిరెడ్డి ప్రేమతులసికు రిజిష్టర్డ్ దఖలు దస్తావేజు నెం. 6433/2015 రును వ్రాయించినారు. సదరు దఖలు దస్తావేజు చెల్లదు. మరియు సదరు ముదిరెడ్డి ప్రేమతులసి పై కోర్టు వారి ముందు దాఖలు చేసిన క్లయిమ్ అప్లికేషన్‌ను కోర్టువారు డిస్మిస్ చేసియున్నారు. కావున షెడ్యూలు ఆస్థి మీద ఎటువంటి ఎన్‌కంబరెన్స్ లేవు.

శ్రీ కూరపాటి పృధ్వీరాజ్, శ్రీ గోళ్ళ గోవింద శ్రీచరణ్
అడ్వకేట్స్, ఏలూరు, ఫోన్: 8019826216, 9247163349
ఏలూరు, తేది: 15-12-2023

NOTICE

IN THE COURT OF THE 1ST ADDL DISTRICT & SESSIONS JUDGE, WEST GODAVARI, ELURU
Crl.A.NO.215/2023

Between :
Donthamsetti Suhasini ..Petitioner/Appellant
and
1) Deekonda Babuji
2) The State, rep. by its APP, W.G, Eluru
..Respondents/Respondents

PETITIONER/PETITIONER:
Donthamsetti Subhashini,W/o Tagore, Hindu, Female, aged 37 years, R/o D.No.7C-8/1-3, 7th Division, Opposite Little Star Convent, Eastern Street, Eluru, W.G.Dist.

RESPONDENT/RESPONDENT:
1. Deekonda Babuji, S/o Late D.K.Balaiah, Hindu, Male, Aged 44 years, R/o Flat No.302, Kalyani Apartments, Ashok Nagar, Eluru, W.G.Dist., Eluru JCJC
2. State Rep., by P.P Westgodavari Dt., Eluru

The petitioner/appellant filed appeal against the 1st respondent by name Deekonda Babuji whereas the Hon'ble court was pleased to ordered notice to you and posted the matter to 18-12-2023 for your appearance, therefore you are informed to appear before the Hon'ble court on 18-12-2023 at 10.30a.m and state your objections if any, else the matter will be decided according to law.

N.V.SATYANARAYANA
ADVOCATE, ELURU
CELL: 9866034418